క్లుప్తంగా

ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన టిప్పర్



కాటారం: ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీ కొట్టిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి నుంచి మంథని వైపుగా వెళ్తున్న మంథని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రధాన కూడలిలోని తాత్కాలిక బస్సులు నిలుపు స్థలం వద్ద ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. ఈ క్రమంలో వెనక నుంచి వచ్చిన బొగ్గు టిప్పర్ బస్సు పక్క నుంచి వెళ్లడానికి ప్రయత్నించి ఢీ కొట్టింది. పలువురు ప్రయాణికులు గాయాలపాలయ్యారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని స్వల్పగాయాలైన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ట్రాఫిక్ జామ్ అవుతున్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సు, టిప్పర్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. కానీ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందనట్లు పోలీసులు తెలిపారు.

సదస్సును విజయవంతం చేయాలి

భూపాలపల్లి అర్బన్: ఢిల్లీలో ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించే ఐఎన్టీయూసీ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు రాజేంద్ర గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సులో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, నూతన బొగ్గు గనుల ప్రైవేటీకరణ రద్దు చేయాలని తెలిపారు. సీఎం పీఎఫ్ వడ్డీ రేటు పెంచాలని బొగ్గుని కార్మికులకు ఐటీ మినహాయింపు చేయాలని నూతన కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్లతో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల నుంచి 200 మంది ఐఎన్టీయూసీ నాయకులు జాతీయ సదస్సుకు హాజరవుతారన్నారు

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



చిట్యాల: మండలంలోని ప్రజలు మద్యం తాగి వాహనాలు నడపొద్దని చిట్యాల రెండో ఎస్సై ఎండీ శాఖాన్ అన్నారు. గురువారం మండలంలోని జూకల్ శివారులో డ్రంకన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. చల్లగరిగ గ్రామానికి చెందిన బండి ప్రభాకర్‌కు డ్రంకన్‌డ్రైవ్ పరీక్ష నిర్వహించగా మద్యం తాగినట్లు నిర్ధారణ అయింది. దీంతో అతడిపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడిపి ఇబ్బందుల పాలు కావొద్దన్నారు. ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీసులు లాల్‌సింగ్, రాజు, లింగన్న, రాజకుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరామర్శ

శాయంపేట : మండలంలోని గట్లకనిపర్తి గ్రామానికి చెందిన పల్లెబోయిన మల్లయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీజేపీ అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జీ చందుపట్ల కీర్తిరెడ్డి గురువారం పరామర్శించారు. తొలుత మల్లయ్య చిత్రపటానికి కీర్తిరెడ్డి నివాళులర్పించారు. మల్లయ్య మృతిపై అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆమె వెంట నాయకులు తాటికొండ రవికిరణ్, సాగర్, సాంబయ్య, కరుణాకర్, స్రవంతి, సంతోష్‌తో పాటు తదితరులున్నారు.

నత్తనడకన 'మనఊరు-మనబడి'

- అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం
- ముందుకు సాగని పనులు



చిట్యాల ప్రభుత్వ పాథమిక పాఠశాలలో నిలిచిన పనులు

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పాఠశాలలో మెరుగైన వసతులతో పాటు నాణ్యమైన విద్య బోధన అందించాలనే సంకల్పంతో కోట్లాది రూపాయలను వెచ్చించి మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని చెపట్టింది. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వ విద్యను పటిష్టం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. కాగా, మండలంలోని గోపాలపూర్, చిట్యాల, చల్లగరిగ, జూకల్, నైన్‌పాక పాఠశాలలను మన ఊరు-మన బడి కింద ఎంపిక చేశారు. కాని అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్‌ల అలసత్వం మూలంగా మండలంలోని మన ఊరు-మన బడి పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. కొన్ని పాఠశాలలో పనులు ముందుకు సాగడం లేదు. ఈ సంవత్సరం మరో రెండు నెలలు అయితే పాఠశాలలు మూతపడనున్నాయి. వచ్చే విద్యా సంవత్సరానికైన నూతన భవనాలతో పాటు మౌలిక వసతులు కల్పిస్తారో లేదో తెలియని పరిస్థితి. అదనపు కలెక్టర్ దివాకర వారం రోజుల క్రితం మండలంలోని పలు పాఠశాలల్లో మన ఊరు మన బడిలో చేస్తున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల అధికారులు, కాంట్రాక్టర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, చైర్మన్‌లతో మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాల గదుల నిర్మాణ పనులను త్వరితగిన పూర్తి చేయాలని ఆదేశించారు. అయిన కనీసం ఇప్పటి వరకు కూడా పలు పాఠశాలల్లో పనులు ప్రారంభించడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

మరుగుదొడ్లు లేక ఇబ్బందులు

పాఠశాలల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలని మరుగుదొడ్లు కోసం నిధులను కేటాయించిన కనీసం మరుగుదొడ్లు పూర్తి చేసిన దాఖలాలు లేవు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని కొంత మంది విద్యార్థులు మరుగుదొడ్డి కోసం ఇంటిదారి పడుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైన పనులను పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వసతులను కల్పించాలని విద్యార్థుల వారు కోరుతున్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన



జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులు



మాట్లాడుతున్న అధికారి

పలిమెల: ఏటూరునాగారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్ట్ అధికారి అంకిత్ ఆదేశాల మేరకు పలిమెల మండల కేంద్రంలోని రైతు వేదికలో మెగా జాబ్‌మేళాను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాబ్‌మేళాకు విశేష స్పందన వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. 4 ప్రైవేట్ కంపెనీలు నిర్వహించిన మేళాలో 101మంది గిరిజన నిరుద్యోగులు పాల్గొనగా, 88మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు వివరించారు. శ్రీచంద్రిక బయో ఫెర్టిలైజర్స్‌లో ఉద్యోగానికి 15మంది, ఎస్ఎస్ బయో ప్లాంటేషన్‌కు 27మంది, టాటా స్ట్రైవ్‌కు 33మంది, ప్రైమర్ హెల్త్ కేర్ సర్వీస్‌కు 13మంది ఎంపిక కాగా, వారికి నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ (జీఎల్) జే.వసంతరావు, పలిమెల ఎంపీడీఓ ప్రకాష్‌రెడ్డి, జేడీఎం కొండలరావు, ఎంపీపీ కుర్సం బుచ్చక్క, సర్పంచ్ పుష్పలతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు



కరపత్రాలను పంచుతున్న సత్యనారాయణరావు

చిట్యాల: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మండలంలోని చైన్‌పాక, అందుకుతండా, ఒంటిప్పతండా, వెంచరామి కుర్మపల్లి గ్రామాల్లో యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు యాత్ర కరపత్రాలను అందజేసి మాట్లాడారు. పేదల అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని కేంద్ర ప్రభుత్వం భ్రమపెట్టి పేదలకు మొండి చెయ్యి చూపించి ధనికులకు మాత్రం రుణాలు మాఫీ చేసిందని ఆరోపించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని బీఆర్ఎస్‌పార్టీ అధినేత కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ చేసిన మోసాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుకల రాయకొముర, కాసం రాజిరెడ్డి, దబ్బెట అనిల్, సది, మురళి, స్వామి, శివ, రాజు కుమార్, రమేష్, మల్లేశ్, స్వామి, రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పాం సాగుతో లాభాలు



మాట్లాడుతున్న గండ్ర గౌతమ్‌రెడ్డి

టేకుమట్ల(రేగొండ): ఆయిల్‌పాం సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ఎండీ గండ్ర గౌతమ్‌రెడ్డి అన్నారు. గురువారం రేగొండ మండలంలోని భాగిర్తిపేట రైతు వేదికలో వ్యవసాయ, ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయిల్ పాం సాగు వల్ల రైతులు పెట్టుబడి తగ్గడంతో పాటు అధిక లాభాలు సాధించవచ్చని అన్నారు. పంట సాగు కోసం ప్రభుత్వం సబ్సిడీలను సైతం అందిస్తుందని అన్నారు. నాలుగు సంవత్సరాల్లో పంట చేతికొస్తుందని, మొదటి మూడు సంవత్సరాలు అంతర పంటలను సైతం పండించుకోవచ్చని తెలిపారు. పంటలో నీటి సౌకర్యాన్ని కల్పించేందుకు రాయితీలో డ్రిప్‌ను సైతం అందిస్తారన్నారు. పంట విక్రయానికి మార్కెట్ సైతం ఇబ్బంది లేకుండా ఉండడంతో రైతుకు ఖచ్చితమైన మార్కెట్ సైతం ఉంటుందన్నారు. ఆసక్తి గల రైతులు వ్యవసాధికారులను సంప్రదించి ఆయిల్‌పాం పంట సాగులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ హింగె మహేందర్‌జీ, మండల వ్యవసాయాధికారి వాసుదేవరెడ్డి, ఉద్యాన అధికారి రమేశ్, సర్పంచ్‌లు విజయ్‌కుమార్, బిక్యానాయక్, విస్తరణ అధికారులు అమూల్య, గోవర్ధన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

యాసంగి పత్తితో రైతులకు మేలు



పత్తి పంటను పరిశీలిస్తున్న అధికారులు

టేకుమట్ల: యాసంగి పత్తితో రైతులకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వెల్లంపల్లిలో యాసంగి పత్తి పంటలను ఏఓ పరిశీలించి మాట్లాడారు. యాసంగి పత్తి పంట వల్ల ఎక్కువ లాభం వస్తుందని అన్నారు. ఈ పంటను డిసెంబర్ మాసంలో విత్తుతే మార్చి వరకు చేతికి వస్తుందని తెలిపారు. ప్రస్తుతం యాసంగిలో వేసిన మొక్కజొన్న పంటకు పొటాష్ లోపం ఏర్పడుతుందని, కావున పంటల్లో పొటాష్ నివారణకు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని సూచించారు. ఆయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారి అభినయ్, రైతులు ఉన్నారు.

20న మెగా జాబ్‌మేళా



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

మల్హర్: పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 20న మంథనిలోని శ్రీలక్ష్మి భార్గవి ఫంక్షన్ హాల్(గంగారం)లో మెగాజాబ్ మేళాను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి తెలిపారు. మెగా జాబ్ మేళా పోస్టర్‌ను మండల కేంద్రం తాడిచర్లలో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాబ్ మేళాను నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాష్‌రావు, రైతుబంధు మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, మండల నాయకులు కోట రవి, వాల యాదగిరిరావు, మండల అధికార ప్రతినిధి బండి రాజయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు మధుసూదన్‌రావు, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవర్షేని రాజేశ్వర్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ మల్క రాజేశ్వర్‌రావు, బీసీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి రవి తదితరులు పాల్గొన్నారు.

ఈదమ్మ ఎల్లమ్మ ఉత్సవాలు

శాయంపేట : మండల కేంద్రంలోని బాసాని వర్గానికి చెందిన పద్మశాలీ కులస్తులు ఐదేళ్లకోసారి నిర్వహించే ఈదమ్మ ఎల్లమ్మ ఉత్సవాలను నాలుగు రోజులుగా కనుల పండువగా నిర్వహిస్తున్నారు. ఒగ్గు పూజార్లు సంస్కృతి సంప్రదాయాలతో పెద్ద పట్నం వేసి పూజలు నిర్వహించారు. ఉత్సవాలకు మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, శివ మార్కండేయ ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, కులపెద్దలు లక్ష్మీనారాయణ, సదాశివుడు, చంద్రమౌళి, శ్రీనివాస్, రవి, ప్రకాష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలి

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని తాడ్వాయి ట్రాన్స్‌కో ఏఈ వేణుకుమార్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరాలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. ఆటోమెటిక్ స్టార్టర్లు వాడటం వలన సాగునీటి వృథాతో పాటు విద్యుత్ ఖర్చు అవుతుందన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి ఆటో స్టాటర్లను తొలగించాలన్నారు. అవసరం లేకున్నా నీటిని వినియోగించినట్లయితే మార్చి నెలలో నీటి నిల్వలు తగ్గి పంటలకు సాగు నీరు అందక ఎండిపోతాయన్నారు.

గుడుంబా స్వాధీనం



అరెస్టు చూపుతున్న పోలీసులు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి క్రాస్‌వద్ద గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి గురువారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మోరంచపల్లి క్రాస్‌వద్ద ఎక్సైజ్ అధికారులు రూట్‌వాచ్ చేస్తున్న క్రమంలో కొంపెల్లి గ్రామానికి చెందిన పాల్తీయరాజు, గొర్లవీడు గ్రామానికి చెందిన గుగులోతు సాగర్‌లు గూడ్స్ వాహనంలో 20 లీటర్ల సారాయిని తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు గుడుంబా స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి తరలించినట్లు వెల్లడిచారు.

10 లీటర్ల గుడుంబా..

టేకుమట్ల మండలంలోని రాఘవపూర్ ఎక్స్ రోడ్డు వద్ద రూట్ వాచ్ చేస్తున్న క్రమంలో రాఘవపూర్ గ్రామానికి చెందిన రాజునాయక్ ద్విచక్రవాహనంపై 10 లీటర్ల గుడుంబాను తీసుకెళ్లుతుండగా పట్టుకున్నట్లు సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు గుడుంబాను స్వాధీనం చేసుకుని రాజునాయక్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. రూట్‌వాచ్‌లో ఎస్సై మాన్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

మహాముత్తారం: మండలంలోని పెగడపల్లి గ్రామంలో డ్రెయినేజీ నిర్మాణం కోసం ఎంపీటీసీ నిధుల నుంచి రూ.3లక్షల 50 మంజూరయ్యాయి. దీంతో సర్పంచ్ కొర్ర వినోద, ఎంపీటీసీ వసంత రూపానాయక్ టెంకాయకొట్టి గురువారం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జగపతినాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బస్టాండ్ స్థలంపై పార్టీల వైఖరి తెలపాలి



ఆర్టీసీకి మద్దతు తెలుపుతున్న నాయకులు

కాటారం: మండల కేంద్రంలోని మహదేవపూర్ వైపు వివాదస్పదంగా మారిన ఆర్టీసీ బస్టాండ్ స్థలంపై రాజకీయ పార్టీలు వారి వైఖరి స్పష్టం చేయాలని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుగుల రాజన్న డిమాండ్ చేశారు. స్థలం వద్ద గురువారం ఆర్టీసీకి బీఎస్పీ నాయకులు మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో బొప్పారానికి చెందిన దాతలు భూమిని ఆర్టీసీ విరాళంగా ఇవ్వడం జరిగిందని, కానీ పలు కారణాలతో దాత వారసులు ఇప్పుడు భూమిని స్వాధీనపర్చుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. మంథని నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఓట్ల రాజకీయాలు చేయడం మానుకొని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే వాటిపై దృష్టి సారించాలని హితవు పలికారు. కాటారం బస్టాండ్ అంశంలో రాజకీయపార్టీల నాయకులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ల రాకేశ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్‌కుమార్, మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, బీరెల్లి మహేశ్, నాయకులు వేణు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాలను చేరుకోవాలి



దుంపిల్లగూడెంలో మెటీరియల్ అందిస్తున్న దేవ్‌సింగ్

ములుగు రూరల్(గోవిందరావుపేట): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ భూక్యా దేవ్‌సింగ్ అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలంలోని దుంపిల్లగూడెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు స్టడి మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి 10 జీపీఏ సాధించాలని అన్నారు. విద్యార్థులు తల్లితండ్రుల, పాఠశాల పేరు నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కాంతారావు, ఉపాధ్యాయులు, సామాజిక వేత్త విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మంగపేట: వినయంతో కూడిన విద్య విజయానికి దోహద పడుతుందని భూక్యా దేవ్‌సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుకుంటున్న విద్యార్థులకు నేషనల్ ఎలిజిబిలిటీ, ఎంట్రెన్స్ టెస్ట్(నీట్) ఎంసెట్ స్టడీ మెటీరియల్‌ను కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య అధ్యక్షతన దేవ్‌సింగ్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీట్ పరీక్ష, ఎంసెట్‌లో అర్హత సాదించేందుకు సన్నద్ధం అవతున్న విద్యార్థులు ప్రణాళికతో ముందుకు సాగితే అనుకున్నది తప్పక సాదిస్తారన్నారు. అదే విధంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్‌ను నివారిద్దాం అనే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విద్యార్థులకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

బీజేపీతోనే నియోజకవర్గ అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

మల్హర్: బీజేపీతోనే మంథని నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 8వ రోజు మండలంలోని నాచారం, అన్సాన్‌పల్లి, రుద్రారం, శభాష్‌నగర్, ఎడ్లపల్లి, కొండంపేట, కొయ్యూరు గ్రామాల్లో సునీల్‌రెడ్డి రోడ్ షో నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రూ.లక్షల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఎన్ని ఎకరాలకు పంటకు నీళ్లు ఇచ్చారని తెలుపలన్నారు. ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు ఎం లాభం చేశారని ప్రశ్నించారు. ఎంపీ సోయం బాబురావు కాటారం మండలంలో పోడు భూముల సమస్యలపై సభ పెడితే ప్రభుత్వంలో చలనం వచ్చి పోడు పట్టాలపై అధికారులతో హడావిడి చేసి, ఇప్పడు పోడు భూముల ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. పక్క రాష్ట్రంలో బీజేపీ లక్షల ఎకరాలకు పట్టాలు ఇస్తే మన రాష్ట్రంలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్, మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి, యాత్ర సహ ప్రముఖ్ వెన్నంపల్లి పాపన్న, మండలాల అధ్యక్షులు మల్క మోహన్‌రావు, భాస్కర్‌రెడ్డి, సంపత్, నిరంజన్, యాత్ర సహ ప్రముఖ్ తిరుపతి, మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజయరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్, నవీన్‌నాయక్, అశోక్, నాగరాజు, రాజేశ్వర్‌రావు, సంజీవ్, శ్రీకాంత్, సంపత్, గట్టయ్య, మహేందర్, రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆకలి తీర్చడమే లక్ష్యం



కాటారం: విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న పుట్ట శైలజ

కాటారం: విద్యార్థుల ఆకలి తీర్చడమే పుట్ట లింగమ్మ ట్రస్టు లక్ష్యమని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్, ట్రస్టు సభ్యురాలు పుట్ట శైలజ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటీఐ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని గురువారం పుట్ట శైలజ పరిశీలించారు. విద్యార్థులకు స్వయంగా వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులకు దూరం కాకూడదనే లక్ష్యంతో ట్రస్టు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఎవరెన్ని విమర్శలు చేసిన ట్రస్టు ద్వారా మంథని ప్రజలకు సేవలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. పేద ప్రజలకు అండగా నిలవడమే పుట్ట మధు అభిమతమని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా విద్యార్థుల కళ్లలో సంతోషం చూస్తున్నామని తమకు ఎనలేని ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వంగల రాజేంద్రాచారి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండగొర్ల వెంకటస్వామి, నాయకులు శ్రీలక్ష్మిచౌదరి, పంతకాని సద్విలి, దుర్కి కుమార్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి శభాష్‌నగర్ గ్రామానికి చెందిన శ్రీమతి ఇటీవల పాము కాటుతో మృతి చెందింది. కాగా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా మంజూరైన రూ.2లక్షల బీఆర్ఎస్ సభ్యత్వ ప్రమాద బీమా చెక్కును మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ కుటుంబ సభ్యులకు గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, మండల నాయకులు వాల యాదగిరిరావు, కోట రవి, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ అక్కనవేన సుమన్, ఎడ్లపల్లి ఉప సర్పంచ్ తోట రాజేశ్వర్‌రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పంతకాని వెంకట్‌రాజు, రౌతు గంగమ్మ, మంథని పోచమ్మ, పంతకాని స్రవంతి, శివసారయ్య, కుక్కల రాజబాబు, పిల్లమరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

వెంకటాపురం(కె): క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జెడ్పీటీసీ పాయం రమణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాఫెడ్ స్వచ్ఛంధ క్రీడా మైదానంలో సమ్మక్క-సారక్క సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెంకటాపురం, వాజేడు రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. క్రీడ పోటీలతో వ్యక్తిలో దాగి ఉన్న నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. క్రీడలు శారీరక ధారుడ్యానికి దోహదపడుతాయని అన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.20,116, రెండవ బహుమతి రూ.15,116, మూడవ బహుమతి రూ.10,116తో పాటు షీల్డులను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు పసుల సూర్యనారాయణ, పర్శిక సతీష్, రాంబాబు, హరినాథ్ తదితరులు ఉన్నారు.